క్లుప్తంగా

'చంద్రబాబును వెంకన్న క్షమించడు'


నాడు వెంకటరమణ

నిడమర్రు / భీమడోలు: : తిరుపతి వెంకన్న లడ్డూపై పచ్చి అబద్ధా లను ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి కోసం మహాపరాధానికి పా ల్పడిన ముఖ్యమంత్రి చంద్రబాబును తిరుపతి వెంకన్నతో పాటు ప్రజలు కూడా క్షమించరని వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి నాడు వెంకటరమణ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇచ్చిన ఏఒక్క హామీని వంద రోజుల్లో నెరవేర్చలేని అసమర్థ పాలన చేసిన కూటమి ప్రభుత్వంపై ప్రజల దృష్టి మళ్లించడానికే చంద్రబాబు తిరుపతి లడ్డూ కల్తీ అంటూ కొత్త డ్రామాకు తెరతీశారని విమర్శించారు. ఈనెల 28వ తేదీ శనివారం రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో పూజలు చేయాలని వైఎస్ జగన్ ఇచ్చిన పిలుపుకు కట్టుబడి పార్టీ శ్రేణులన్నీ విజయవంతం చేసి చంద్రబాబు కళ్లు తెరిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
భీమడోలు జంక్షన్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించే పూజలకు వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాల ని ఆ పార్టీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావులు కోరారు. చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాలను చేపట్టనున్నట్టు పేర్కొన్నారు.

మాజీ ఎంపీ శ్రీధర్‌ను కలిసిన సర్పంచ్, నాయకులు


శ్రీధర్‌ను కలిసిన సుబ్బారావు, రాజీవ్

దెందులూరు: వైఎస్సార్‌సీపీ బలోపేతం, అభివృద్ధికి, గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ సూచించారు. గురువారం మాజీ ఎంపీ కార్యాలయంలో గాలాయగూడెం సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, వార్డు మెంబర్ రాజీవ్‌లు శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఐలమ్మకు ఘన నివాళి


ఐలమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

ఉంగుటూరు: ఐలమ్మ పోరాట పటిమను రజకులు స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. గొల్లగూడెంలో రజకులు ఐలమ్మ 129 జయంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. రజకుల చెరువు వద్ద ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, గ్రామ సర్పంచ్ కరపా శ్రీను, అఖిల భారత దోబీమహా సంఘ్ రాష్ట్ర ప్రధాన కర్యాదర్శి జొన్నాడ శ్రీనివాసు, తణుకు మండల అధ్యక్షుడు విజ శ్రీనివాస్, పెండపాడు మండల గౌరవ అధ్యక్షులు అంజూరి శ్రీనివాసు, రాచర్ల సంఘం అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్, గొల్లగూడెం రజక సంఘం అధ్యక్ష కార్యదర్శులు పల్లంట్ల రాంబాబు, పిప్పర ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోబీ నిర్మాణానికి మొండిచేయి

- దెందులూరు వద్ద ఆర్వోబీ నిర్మాణానికి ఫలించని పోరాటం
- భక్తుల్లో నిరాశ


దెందులూరు వద్ద రైల్వే గేటు

దెందులూరు: దెందులూరులో రైల్వే గేట్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపింది. ఏలూరు జిల్లాలో వట్లూరు, పూళ్ల, భీమడోలు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు లభించడంతో రైల్వే శాఖ భూ సర్వే పనులు ప్రారంభించింది. దెందులూరు నుంచి రాష్ట్రంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రాల్లో ఒకటైన ద్వారకాతిరుమలలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లడానికి దెందులూరు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి 17 స్వచ్ఛంద సంస్థలు, అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, యువత గత పదేళ్లుగా పోరాటం చేస్తున్నారు. గతేడాది రైల్వే శాఖ పంచాయతీలో గ్రామ సభలు పెట్టి ప్రజలు, ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను, తీర్మానాలను తీసుకుంది. హైదరాబాద్, గుంటూరు, విజయవాడతో పాటు ఇతర అన్ని ప్రాంతాల నుంచి ద్వారకాతిరులకు వెళ్లాలంటే దెందులూరు మీదుగా దగ్గర దారి. కానీ దెందులూరు రైల్వే గేటు ఉండటం వల్ల గుండుగొలను, భీమడోలు మీదుగా చుట్టుతిరిగి ద్వారకాతిరుమల వెళుతున్నారు. ద్వారకాతిరుమల వెళ్లాలంటే దూరం పెరగటంతో పాటు సమయం కూడా వృథా అవుతుంది. అదే దెందులూరు మీదుగా వెళితే దూరం తక్కువగా ఉండడం వల్ల సమయం ఆదా అవుతుంది. ఐతే రైల్వే గేటు ఉండటం వల్ల కనీసం నాలుగైదు ట్రైన్లు వెళ్లే వరకు గేటు వేస్తే తీయకపోవడం వల్ల ద్వారకాతిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయానికి దెందులూరు మీదుగా వెళ్లడానికి ప్రజలు ఇష్టపడటం లేదు.

ఆర్వోబీ మంజూరు చేయాలి



రైల్వేశాఖ ఆలోచన లేకుండా, సర్వే చేయకుండా నిర్ణయం తీసుకుంది. పక్కపక్కనే ఓవర్ బ్రిడ్జిలకు అనుమతి ఇచ్చారు. పదేళ్లుగా పోరాటం చేస్తున్నా లక్షలాదిమంది ప్రజలకు అవసరం ఉన్నా దెందులూరువద్ద బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి ఇవ్వలేదు. బ్రిడ్జి మంజూరు చేయకపోతే వెంటనే భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రకటిస్తాం.

– మద్దా భూషణం, రైల్వే ఫ్లైఓవర్ సాధన సమితి కన్వీనర్

పునరాలోచించాలి



ద్వారకాతిరుమలకు వెళ్లే భక్తులకు అవకాశం లేకుండా పోయింది. రైల్వేశాఖ తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుంచి దెందులూరు మీదుగా వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు మరోసారి నిరాశ ఎదురైంది. రైల్వేగేటు వల్ల సమయం, దూరం ఎక్కువ అవుతుంది. రైల్వే శాఖ పునరాలోచన చేయాలి.

– పోకల రాంబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు

రైల్వేశాఖపై ఒత్తిడి తెస్తాం



దెందులూరు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అవసరంపై మండలంలో, జిల్లాలో తీర్మానం చేస్తాం. తీర్మానాలను రైల్వేశాఖకు పంపిస్తాం. దెందులూరులో రైల్వే బ్రిడ్జి మంజూరు చేసేవరకు పోరాడతాం. ఉన్నతాధికారులపై ఒత్తిడి తెస్తాం.

– నిట్టా లీలానవకాంతం, జెడ్పీటీసీ

భక్తులకు తప్పని పాట్లు



రైల్వేశాఖ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం. ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే భక్తులు రైల్వేశాఖ నిర్ణయం వల్ల మరి కొన్నాళ్లు ఇబ్బందులు పడకతప్పదు. భక్తుల సౌకర్యార్థం బ్రిడ్జి నిర్మాణంపై రైల్వే శాఖ పునరాలోచించాలి.

– యర్రా నాగమల్లేశ్వరరావు, ఎంఆర్‌పీఎస్ నాయకులు

సమన్వయంతో పనిచేయాలి

దెందులూరు: సమన్వయం, ప్రణాళికతో పనిచేస్తే ఏ శాఖలోనైనా సత్ఫలితాలు లభిస్తాయని, ఆ దిశగా అన్ని శాఖల ఉద్యోగులు, అధికారులు ప్రభుత్వ లక్ష్యాలను గుర్తెరిగి విధులు నిర్వహించాలని దెందులూరు మండల ప్రత్యేకాధికారి, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి.శ్రీలత అధ్యక్షతన గ్రామ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మండలాధికారులతో ఈ నెల 28న నిర్వహించే గ్రామసభ నిర్వహణపై ఆయన సమీక్షించారు. లక్ష్యాలను వివరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రియదర్శిని, ఈఓపీఆర్‌డీ మూర్తి, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ భీమరాజు, హౌసింగ్ డీఈ ధనుంజయరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సుపాస్‌ల పంపిణీ

ఉంగుటూరు: స్థానిక హైస్కూల్ విద్యార్థులు 150 మందికి ఆర్టీసీ బస్సు పాస్‌లను గురువారం ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు చేతులు మీదుగా పంపిణీ చేశారు. బస్సు పాస్‌లకు మాజీ జెడ్పీటీసీ రెడ్డి సత్యనారాయణ పేరున ఆయన తనయుడు రెడ్డి సూర్యచంద్రరావు ఆర్థిక సాయం అందించారు. హెచ్‌ఎం మీనాకుమారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారు సింధు, ఏఎంసీ మాజీ చైర్మన్ పాతూరి విజయకుమార్, దాత బండారు సింధు, ఆర్టీసీ డిపో మేనేజర్ వై.సత్యనారాయణమూర్తి, జనసేన, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం


అవార్డుతో సత్కారం అందుకుంటున్న ఎన్‌వీ సుబ్బారావు


మురళీమోహనరావును సత్కరిస్తున్న ఎంఈఓలు ఎవీఎన్‌వీ ప్రసాద్, అన్నమ్మ


ఉంగుటూరు : ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన దృశ్యం


గణపవరం : ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

నిడమర్రు: ఉపాధ్యాయులకు సమాజంలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 5వ తేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించాల్సిన గురుపూజోత్సవాన్ని వరదల కారణంగా వాయిదా వేసి గురువారం నిర్వహించినట్టు ఎంఈఓ పుచ్చల శేషు తెలిపారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ గురువులను ఎంపిక చేసి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సత్కారం పొందినవారిలో ఉత్తమ స్కూల్ అసిస్టెంట్‌గా బువ్వనపల్లి యూపీ స్కూల్ గణిత ఉపాధ్యాయుడు నగిరెడ్డి వెంకట సుబ్బారావు, పూర్వపు ఎంఈఓ కె.రాంబాబు, పి.సుబ్బరాజు (మందలపర్రు), డీవీ రమణ (నిడమర్రు), సీహెచ్ ఆంథోని రాణి (దేవర గోపవరం), ఎన్ సంగమిత్ర (పత్తేపురం), సీఆర్‌పీలు దాసు, ఆళ్ల నరేష్ ఉన్నారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీడీఓ విజయకుమారి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు మురళీమోహనరావుకు సత్కారం

దెందులూరు: ఏడాదికి 218 పని దినాలకు 218 రోజులు హాజరై ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గంగన్నగూడెం ప్రాథమిక పాఠశాల సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుడు టి.మురళీమోహనరావును ఆ పాఠశాలలో ఎంఈఓలు ఎవీఎస్‌వీ ప్రసాద్, కె.అన్నమ్మ గురువారం సత్కరించారు. మురళీమోహనరావు జిల్లా స్థాయి అవార్డు అందుకోవడం విద్యాశాఖకు గర్వకారణమని వారు కొనియాడారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

ఉంగుటూరు: తల్లితండ్రులు జన్మనిస్తే భవిషత్ ఇచ్చేంది గురువులేనని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గురువారం ఉంగుటూరులో విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఎంఈఓ రవీంద్రబారతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మనోజ్, తహసీల్దార్ బొడ్డేపల్లి ప్రసాదు, బీజేపీ నాయకులు శరణాల మాలతీరాణి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. వాఖ్యాతగా పెద్దిరాజు వ్యవహరించారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

గణపవరం: రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలును పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ వై.అప్పారావు అన్నారు. గురువారం గణపవరం ఎంపీడీఓ కార్యాలయంలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం సాధారణ రకం క్వింటాలుకు రూ.2300, ఏ గ్రేడు రకం ధాన్యం క్వింటాలుకు రూ.2320గా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఏరైతూ కూడా ధాన్యం మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరంలేదని, మిల్లర్లు, దళారులు, మధ్యవర్తుల చేతిలో మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ రైతులు వారికి నచ్చిన రైస్‌మిల్లును ఎంపికచేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. సమావేశంలో మండలంలోని రైతుసేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతపై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ మురళీకృష్ణ

గణపవరం: రైతులకు ఆధునిక సాంకేతిక సాగుపద్ధతులు, వ్యవసాయ పరికరాలపై అవగాహన కల్పించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం ఉపయోగపడుతుందని తాడేపల్లిగూడెం వ్యవసాయశాఖ ఏడీఏ పి.మురళీకృష్ణఅన్నారు. గురువారం గణపవరం మండలం కాశిపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకుని, సాగులో ఉపయోగిస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలను పొందవచ్చని వివరించారు. ఏఓ యర్రంశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ అవసరానికి మించి ఎరువులు, పురుగు మందులు వాడరాదని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ తెర్లి నాగరాజు, ఎంపీటీసీ సభ్యురాలు జంపన పద్మావతి రమేష్‌రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు కె.వెంకటసుబ్బారావు, జనసేన నాయకుడు చింతా చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు తప్పనిసరి

పెదపాడు : రైతులు తమ పంటలను అమ్ముకోవాలంటే తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి వానపల్లి ప్రదీప్‌కుమార్ అన్నారు. పెదపాడు. వీరమ్మకుంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆక్వా ఉత్పత్తులకు కూడా ఎంఎస్‌పీ అందించాలని ఎఫ్‌డీఓ పి.నాగరాజును కోరారు. సర్పంచ్ మరడాని సోమేశ్వరరావు, మరడాని రవికుమార్, మరడాని కోటేశ్వరరావు పెదపాడు నాయకులు బొప్పిడికాశీబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడా జట్ల ఎంపిక


దెందులూరు : జిల్లా స్థాయికి ఎంపికైన వాలీబాల్ జట్టు


ఉంగుటూరు : క్రీడలను ప్రారంభిస్తున్న దృశ్యం

దెందులూరు: పోటీతోనే ఏ రంగంలోనైనా ప్రతిభ కనబడుతుందని ఎంఈఓ ఎవీఎస్‌వీ ప్రసాద్ అన్నారు. గురువారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాపోటీలను ఎంఈఓ ఏవీఎస్‌వీ ప్రసాద్, హెచ్‌ఎం ఎస్‌ఎల్‌ఎస్‌వీజీ శర్మ, మండల కోఆర్డినేటర్ జక్కుల సురేష్ కుమార్ ప్రారంభించారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతర సాధన, క్రమశిక్షణ అవసరమని ఎంఈఓ అన్నారు. క్రీడాపోటీలను సద్వినియోగం చేసు కోవాలని విద్యా ర్థులకు సూచించారు. అనంత రం నియోజకవర్గంలో ఫిజికల్ డైరెక్టర్లు పీఈటీలు చెస్, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించి జిల్లా స్థాయి జట్లను ఎంపిక చేశారు.

క్రీడల్లోనూ రాణించాలి

ఉంగుటూరు: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గురువారం కైకరం హైస్కూల్ గ్రౌండులో ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. హెచ్‌ఎం గుళ్ల ప్రసాదరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, సర్పంచ్ గోపి, ఎంపీడీఓ మనోజ్, ఎంఈఓ రవీంద్ర భారతి, దాత ప్రసాదరావు పాల్గొన్నారు.

సమ్మెలోనే పీహెచ్‌సీ వైద్యులు

దెందులూరు : పీహెచ్‌సీ వైద్యుల భవిష్యత్ హక్కులను కాలరాసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓను ఉపసంహరించుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ల రాష్ట్ర యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి డాక్టర్ పూర్ణచంద్రరావు అన్నారు. గురువారం రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు 16 రోజు సమ్మె చేశారు. పోతునూరు, దెందులూరు, గోపన్నపాలెం పీహెచ్‌సీ వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో సాధారణ, అత్యవసర వైద్య సేవలు నిలిచిపోయాయన్నారు.

రామాలయంలో సంప్రోక్షణ

దెందులూరు: మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో ఉన్న రామాలయంలో గురువారం సంప్రోక్షణ నిర్వహించారు. అర్చకుడు ఎంఎస్ చౌదరి, గ్రామ నాయకులు మాగం సత్యనారాయణ, ప్రముఖ పారిశ్రామికవేత్త కలపాల సత్యనారాయణ (బుజ్జి) ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల పుష్పాలతో విశిష్ట అలంకరణ, పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని మహిళలు 108 బిందెలతో అభిషేకం నిర్వహించారు.

పోలీసుల దాడి

దెందులూరు : మండలంలోని శ్రీరామవరం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి సీతంపేటకు వెళ్లే రోడ్డులో ఉన్న పామాయిల్ తోటలో పోలీసులు దాడి చేశారు. పామాయిల్ తోటలో కోళ్లు, కోడి కత్తులు, నగదు ఏమీ దొరకలేదని, కార్లు, మోటార్ సైకిల్ కూడా అక్కడ లేవని పోలీసులు తెలిపారు. పెదవేగి పోలీస్ సర్కిల్ పరిధిలో చట్ట వ్యతిరేకంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పెదవేగి సీఐ దెందులూరు ఎస్సైలు హెచ్చరించారు.

నాణ్యమైన విద్య అందించాలి

పెదపాడు : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓ సబ్బితి నర్సింహమూర్తి అన్నారు. పెదపాడు మండలం నాయుడుగూడెం, ఖాజీగూడెం గ్రామాల్లో పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం, గుడ్లు, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

ఉంగుటూరు: ఉంగుటూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ మనోజ్ తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికార్లంతా హాజరుకావాలని పేర్కొన్నారు.

మండలానికి 13,338 పుస్తకాలు

పెదపాడు : మండలానికి రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాలు 13,338 వచ్చాయని ఎంఈఓలు సబ్బితి నర్సింహమూర్తి, డీవీ రమణ తెలిపారు. వీటిని ఆయా పాఠశాలలకు అందించామని, ఈనెల 30 తేదీన విద్యార్థులకు పంపిణీ చేస్తారని చెప్పారు.

సత్యకుమార్‌ను పరామర్శించిన వాసుబాబు


సత్యకుమార్‌ను పరామర్శిస్తున్న వాసుబాబు

నిడమర్రు: వైఎస్సార్ సీపీ నిడమర్రు మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తండ్రి, బువ్వనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సంకు శేషగిరిరావు (ఎలమంద) మృతి పట్ల ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం ఆయన సత్యకుమార్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. శేషగిరిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బువ్వనపల్లి గ్రామాభివృద్ధికి శేషగిరిరావు చేసిన కృషి మరువలేనిదని, ఆయన మరణం గ్రామానికి తీరని లోటని తెలిపారు. వాసుబాబుతోటు జిల్లా వ్యవసాయ సలహా సంఘం మాజీ చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు సత్యకుమార్‌ను పరామర్శించారు. నిడమర్రు జెడ్పీటీసీ సభ్యుడు కోడే కాశీ, వైఎస్సార్ సీపీ నాయకులు పలువురు సత్యకుమార్‌ను పరామర్శించి, శేషగిరిరావు మరణం పట్ల తమ సానుభూతి తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

భీమడోలు: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా స్వచ్ఛ భారత్‌లో భాగస్వాములు కావాలని ఎంపీడీఓ సీహెచ్ పద్మావతిదేవి అన్నారు. పోలసానిపల్లి గీతాంజలి కళాశాలలో గురువారం స్వచ్ఛతా హీ సేవా, వికసిత్ భారత్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ అధ్యక్షతని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీఓ పద్మావతిదేవి మాట్లాడారు. తొలుత యువతీ యువకులతో పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ ఎ.సుందరి, గ్రామ కార్యదర్శి జయరామకృష్ణ, కళాశాల కరస్పాండెంట్ ఎం గౌతమ్, వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్‌కిరణ్, యూనిసెఫ్ అధికారి సైదులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షాహనాజ్ బేగం, అంగన్‌వాడీ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

పచ్చదనంతోనే ఆరోగ్యం

గణపవరం: పచ్చదనం కాపాడితే ప్రతి మనిషీ ఆరోగ్య వంతమైన జీవించవచ్చని గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలే జీ ప్రిన్సిపాల్ పి.ని ర్మలకుమారి అన్నా రు. గురువారం డిగ్రీ కాలేజీలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు 9వ రోజు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా మానవహారంగా ఏర్పడ్డారు. పచ్చదనం పెంచడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1 అధికారి జి.వెంకటరమణ మాట్లాడుతూ అక్టోబర్ 2వతేదీ నాటికి ప్రతి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీరు కనీసం మూడు కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ధ్వంసం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు టి.అక్కిరాజు, శ్రీనివాసరావు, స్వరూపరాణి, వెంకట్రావు, శారదాదేవి, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ఉపాధి హామీ నిధులు రూ.90 వేల రికవరీకి పీడీ ఆదేశం


తనిఖీ బృందాల నివేదికలపై చర్చిస్తున్న అధికారులు

భీమడోలు: అర్హత గల ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పనులు కల్పించాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందని ఏలూరు జిల్లా డ్వామా పీడీ ఎ.రాము అన్నారు. భీమడోలు ఎంపీపీ ప్రాంగణంలో గురువారం సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీపీ కనుమాల రామయ్య అధ్యక్షత వహించని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డ్వామా పీడీ రాము, జిల్లా విజిలెన్స్ అధికారి ఏవీ విజయలక్ష్మిలు హాజయ్యారు. గతేడాదిలో భీమడోలు మండలంలో ఉపాధి హామీ పథకంలో రూ.12.98 కోట్ల విలువ గల 1589 పనులు చేపట్టగా, సామాజిక తనిఖీ బృందాలు గ్రామ పంచాయతీల వారీగా విచారణ చేసి మస్టర్లు, కొలతల్లో తేడాను గుర్తించి, రూ.90,019 రికవరీ చేయాలన్నారు. పని చేసిన కార్మికులకు జాబ్ కార్డులు లేవని, పే స్లిప్పులు ఇవ్వడం లేదని గుర్తించారు. ఈ సందర్భంగా పీడీ రాము మాట్లాడుతూ మండలంలో గతేడాది రూ.11.33 కోట్ల విలువ గల 1555 ఉపాధి హామీ పనులు జరిగాయన్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 30 పనులకు రూ.1.47 కోట్లు, ఆర్‌డబ్ల్యూఎస్ పథకం కింద రూ.15.61 కోట్ల విలువ గల 4 పనులు చేశారన్నారు. 13 గ్రామ పంచాయతీ పరిధిలో పలు చోట్ల నిబంధనలకు ఉల్లంఘించి పనులు చేసినట్టు గుర్తించామని తెలిపారు. బాధ్యులైన ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది నుంచి సొమ్మును రికవరీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్ పద్మావతిదేవి, ఎస్ఆర్‌పీ బి.సూర్యచక్రం, ఏపీఓ కె.పద్మ, మాజీ జెడ్పీటీసీ కరణం పెద్దిరాజు, సర్పంచ్ దాయం సుజాత, పెద్దలు పైడిమాల యుగంధర్, వివిధ శాఖల అధికారులు, గ్రామకార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా భాగస్వామ్యంతోనే దోమల నివారణ


ఆగడాలలంకలో డ్రెయిన్‌లో దోమల నివారణ మందు పిచికారీని పరిశీలిస్తున్న అధికారులు

భీమడోలు: దోమల నివారణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని ఏలూరు జిల్లా మలేరియా అధికారి పీఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. గుండుగొలను పీహెచ్‌సీ పరిధిలోని వరద ముంపు బారిన పడిన ఆగడాలలంక గ్రామంలో చేపట్టిన పారిశుధ్య పనులు ఆయన గురువారం పరిశీలించారు. దోమల నివారణ మందు పిచికారీ చేసే విధానాన్ని పర్యవేక్షించారు. ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలందించారు. గ్రామంలోని సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. వర్షపు నీరు ఎక్కడబడితే అక్కడ నిలిచి డెంగీ, మలేరియా దోమలు వృద్ధి చెందుతున్నాయని ప్రసాద్ అన్నారు. దోమ కాటు ప్రమాదకరమని హెచ్చరించారు. నీటి నిల్వ ప్రాంతాల్లో పంచాయతీ సిబ్బందితో ఏబేట్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు, సూపర్‌వైజర్ రామకృష్ణ, ఏఎన్‌ఎంలు శానిటరీ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

ఉంగుటూరు: ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని ఎంపీడీఓ రాజ్‌మనోజ్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ సమావేశపు హాలులో ఇంజినీరింగ్ సహాయకులు, ఇతర అధికార్లతో ఆయన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంపై సమీక్షించారు. హౌసింగ్ ఏఈ సురేష్ మాట్లాడుతూ మార్చి నెలలోపు మంజూరైన ఇళ్లు నిర్మించుకుంటేనే బిల్లులు విడుదలవుతాయని చెప్పారు.